


# యూనిటికి వచ్చిన దర్శనము

## ఇండియా దేశములోని యూనిటి అనే అమ్మాయికి వచ్చిన అంత్యకాల దర్శనము

### (షిల్లాంగ్ ఉజ్జీవములో భాగము)

ఏసు నాకు మూడు విషయాలను చూపించారు.

1. పరిశుద్దులు కొనిపోబడుట
2. మృగము యొక్క పాలన
3. దేవుని తీర్పు



ఏసు మధ్యాకాశములోనికి వచ్చి తన చిత్తమును నెరవేర్చిన పరిశుద్దులందరిని కొనిపోయారు. తన చిత్తాన్ని జరిగించిన సజీవులను మృతులను విశ్వాసులతో కొనిపోయారు. ఇది జరిగిన తరువాత దేవదూతలు 666 అను గుర్తును కలిగిన దురాత్మతో యుద్ధం చేసారు. దానిని ఓడించి, దానికి పరలోకములో స్థానములేనందున భూమిమీదకు పడద్రోసారు. అప్పుడు అది భూలోకాన్ని నేను కొన్ని సంవత్సరాలు పరిపాలిస్తానని చెప్పింది. అది వెళ్ళిపోయిన తరువాత; పది తలలు, ఏడు కొమ్ములు కలిగిన మరియొక మృగం దైవదూషణ వ్రాయబడిన కిరీటములను తలపై ధరించి వచ్చింది.

అది మానవ రూపములో కనిపిస్తున్నప్పటికిని అది భయంకరముగా ఉన్నది. దాని పాలనా కాలములో చివరికి బియ్యపుగింజలు కూడా దాని గుర్తును కలిగి ఉండడం నేను చూసాను. డబ్బునోట్లపై దాని ముద్ర ఉంది. దానిని విశ్వసించిన వారిపై కూడా దాని ముద్ర ముద్రించబడి ఉంది. అది 666.



ఆ కాలములో యేసునందు విశ్వాసముంచిన వారందరు బహు హింసలకు గురిచేయబడిరి. వారు బ్రతికి ఉండగానే వారి శరీరము నుండి మాంసము కోసివేయబడినది, వారి కన్నులు పెరకబడినవి. వారి కంఠములు చీల్చబడి పెద్ద పెద్ద పాత్రలలో వేపబడిరి.

మరియొక సారి ఈ భూమిపైకి యేసు వచ్చినప్పుడు సరాసరి భూమి ఉపరితలము పైకి వచ్చారు. ఆ దుష్టమృగము ఆయనను చూచినప్పుడు, ఆయన మహిమ ధాటికి నిలువలేక పారిపోయింది. ఆయన వచ్చినప్పుడు మృతులైనవారందరు తిరిగిలేచారు.






దేవుని దూతలు వారి బూరలను ఊదినప్పుడు మృతులు లేచి దేవుని న్యాయతీర్పుకు వెళ్లారు.

అప్పుడు యేసు మేకలను ఎడమవైపునకు గొర్రెలను కుడివైపుకు కూర్చారు. ఈ మేకలు దేవుని చిత్తాన్ని నెరవేర్చక ఆ దుష్టమృగపు గుర్తు 666 ను కలిగిన వారు.

కుడివైపున ఉన్న వారు గొర్రెలు, వారు సిలువ గుర్తును కలిగిన వారు, వారు యేసు చిత్తాన్ని నెరవేర్చినవారు.



ఏసు అందరికి అనగ మేకలకు, గొర్రెలకు తీర్పు తీర్చారు. వారికి తీర్పు తీర్చినపుడు వారి పాపములన్నియూ ఒక టీవీ తెరపై కనిపించసాగాయి.
దేవుడు ఒక్కొక్కరిని "నీకు ఏసును గురించి సాక్ష్యమియ్యబడినప్పుడు, నీ పాపములను ఒప్పుకొని, ఆయనను నీరక్షకునిగా అంగీకరించితివా లేదా?" అని అడుగుచుండెను.

లేదు అని జవాబిచ్చిన వారిని అంతములేని నరకములోనికి శిక్ష విధించుచుండెను. వారు అందులో పడవేయబడినప్పుడు వారు అడుగునకు చేరక మధ్యలో వ్రేలాడుచుండిరి. అక్కడ గొప్ప అగ్నిజ్వాలలు కాల్చుచుండెను. వారు ఏడ్చుచూ, దేవుని కృపకొరకు వేడుకొను చుండిరి.

పురుగులతో, పాములతో, నరకాగ్నిజ్వాలలతో నిండియున్న ఒక ప్రదేశమును చూచితిని. ఆ పురుగులు ఒక ముక్కు రంధ్రముగుండా లోనికి పోవుచూ ఇంకొక రంధ్రము గుండా బయటికి వచ్చుచుండెను. ఒకని బుగ్గలను అతుక్కొని ఉన్న పురుగులను చూచితిని. పాములతో చుట్టుకొనబడి, శరీరమంతయు పురుగులతో నిండియున్న వ్యక్తులను చూచితిని.



## పశ్చాత్తాపము భూమిపైన ఉన్నప్పుడు మాత్రమే కలదు గాని మరణించిన తరువాత అది దొరుకదు.

ఏసు చెప్పారు, **నేడే పశ్చత్తాప పడుటకు అనుకూల సమయము, నేడే రక్షణ దినము.** ఏసు మనలను ప్రేమిస్తున్నారు గనుక మనము రక్షింపబడుటకు ఈ ఉజ్జీవాన్ని ఇచ్చారు.

 

Translated to Telugu by T.J.H.Prasad babu, prasadbabutjh@gmail.com